# ప్రేమంటే తెలుసా నీకు?

చక్కిలం విజయలక్ష్మి


చదువుతున్న పుస్తకాన్ని అలాగే గుండెలమీద బోర్లించుకుని గాఢంగా నిట్టూర్చింది సుబ్బలక్ష్మి.

మండుతున్న కొలిమిలాంటి గుండెల్లోనుంచి వచ్చిన వూపిరి సెగలుతగిలి ఆ అమ్మాయి వక్షోజాలుకూడాక మిలిపోయినట్లయ్యాయి.

పడుకున్న పట్టెమంచం, దూది పరుపు నాగజెముడు కుప్ప లా తోచాయి. పుస్తకం వక్కనపెట్టి కొండ దూది కూరిన దిండును గాఢంగా గుండెల కదుము కుంది.

అబ్బ! ఏం ప్రేమ కథ బాబూ! చదువుతూన్న తననే ఇంత తీపి బాధకు గురి చేస్తోంది. ఇక ఆ ప్రేమను అనుభవిస్తూన్న ఆ హీరో హీరోయిన్లు...! అందుకే కాబోలు కనిపెంచిన తల్లిదండ్రుల్నీ, ఆస్తి అంతస్తుల్నీ, పరువు ప్రతిష్టల్నీ తృణప్రాయంగావించి ప్రేమికులు పక్షుల్లా ప్రణయ సీమల్లో స్వేచ్ఛా వాయువుల్నీ పీల్చటానికి ఎగిరిపోతారు!

పుస్తకాల భాషలో ఆలోచించటం చాలా యిష్టం సుబ్బలక్ష్మికి. అలా ఆలోచిస్తున్నానా లేదా అని ప్రతిసారీ సరిచూసుకుంటుంది.



తను ఈ వ ల్లుగాణ్ణి ఎందుకు ప్రేమించకూడదని సుబ్బ
లక్ష్మికి ఈ పధ్య చాలా సార్లు అనిపించింది. తనెన్ని
కధలు చ వలేదు, అంతస్థుల తారతమ్యాలు ప్రేమకు
అభ్యంతర కావని? తారతమ్యాలే ప్రేమకువుదాత్తం....



అబ్బ! అసలు 'ప్రేమ అన్న మాటలోనే ఎంత మాధుర్యం వుంది. ఎవరో అన్నట్లు ఆ ప్రేమ అనేది అనుభవంలోకి రాని జన్మ వృధాయే.

పాడు జన్మ! చూస్తూంటే వృధా అయ్యేలాగే వుంది! ఎవరినైనా ప్రేమించేందుకూ, ఎవరిచేతనైనా ప్రేమింపబడేందుకూ అవకాశమే లేదు. దరిద్రపుగొట్టు వూరు. కనీసం కాలేజీ అయినా లేదు. ఉన్న పదవ తరగతి వరకు కూడా స్కూల్లో చదువుకునే అదృష్టం లేకపోయింది ఏడవ తరగతిలో వుండగా ఈడేరిందంటూ ఇంట్లో కూర్చోబెట్టారు. ఇంట్లోనే ప్రయివేట్ చెప్పించి పదో తరగతి పరీక్షలు రాయించారు. ఆ ట్యూషన్ మాస్టారయినా కథల్లో వర్ణించినట్లు ఉంగరాల జుట్టుతో, నిమ్మపండు రంగుతో, నెమలి రంగు మీసంతో లేడు. నీరు కావిరంగు పంచ, పిలక జుట్టు. పైగా ముక్కు పొడుం ఒకటి. తనలోని అందమైన భావాలన్నీ ఆయన ముక్కు పొడుంతో పాటు పీల్చేసినట్లయ్యేవి. ముక్కు పొడుం నిండిన ముక్కును ఒంగి పంచకొసలతో తుడుచుకుంటూ వుంటే తన కేడుపొచ్చేది. ఆ దృశ్యం చూడలేక పక్కలకు చూపు తిప్పుకునేది.

"పాఠం చెబుతూవుంటే దిక్కులు చూస్తావేం? నా వైపు చూడు" నోటి తుంపర్లు మీద పడేలా కసిరేవాడు మాస్టారు.

'ముసలి పీనుగా, నిన్ను చూసేదేంటి!' మనసులోనే అనుకునేది.

తను పరీక్ష ఫెయిలయింది.

"మీ అమ్మాయిని పాస్ చేయించటం నావల్ల కాదు మహాప్రభో" అంటూ దణ్ణం పెట్టి వెళ్ళిపోయాడు మాస్టారు.

ఇంటలెక్చువల్స్ చదువుమీద శ్రద్ధ చూపరని ఆ పాత రాతి యుగపు మాస్టారికి తెలిసి చావలేదు. కానీ అలా వెళ్ళిపోయినందుకు జీవితంలో మొదటిసారిగా మాస్టారిని మెచ్చుకుంది.

చదువు గొడవ అలా తప్పిపోవటంతో సుబ్బలక్ష్మి జీవితం ప్రేమ కధలకే అంకితమైపోయింది. క్రమంగా ప్రేమ ఆమె ఆలోచనల్లో, మనసులో, శరీరంలోని ప్రతి అణువులో చోటు చేసుకోసాగింది. తోచక చదవటం మొదలుపెట్టిన ప్రేమ కధలు, చదవకపోతే తోచలేని స్థితి వచ్చేసింది.

సుబ్బలక్ష్మి ఆలోచనల్లో చోటు చేసుకున్న ప్రేమ ఆమె ఆలోచనల్లో మార్పు తెచ్చింది. ప్రేమ, ప్రేమ, ప్రేమ!!! ఈ విశ్వమంతా ప్రేమతోనే నిండినట్లనిపించేది. 'ప్రేమ' అనే పదం తల్చుకోగానే ఆ పిల్ల ఒళ్లు గగుర్పొడిచేది. గుండెలో తీపి తీపి గుబుళ్లు మొదలయ్యేవి. కళ్లు అరమోడ్పులయ్యేవి. అధరాలు అనుకోకుండా అల్లలాడేవి. వక్షోజాలు ప్రణయభారంతో బరువెక్కి వూర్పులతో పాటు భారంగా, అందంగా, లయాన్వితంగా కదిలేవి. చూపు లెక్కలేని శూన్యంలో చిక్కుపడిపోవడం, అకస్మాత్తుగా బుగ్గలు ఎరుపెక్కడం లాంటివి మామూలే. కూతురి వాలకం సుబ్బలక్ష్మి తల్లి విరూపాక్షమ్మకు సమస్యగా తయారయింది 'ఈ పిల్లకు మతి స్థిరంగాని తప్పలేదు కదా!' అని ఒకటి రెండు సార్లు అనుమానం రావడం కూడా జరిగింది. ఆ భయంతో "పిల్లదానికి త్వరగా వరుణ్ణి చూడండి. పెళ్ళి చేసేద్దాం" అని భర్తను పోరిన సందర్భాలు కూడా వున్నాయి. 'పెళ్ళి కుదిరితే పిచ్చి కుదురుతుందని' అన్న సామెత విన్న ఆవిడ, ఎందుకైనా మంచిది పిచ్చి ముదరకముందే పెళ్ళి కుదురుద్దాం అన్న ముందాలోచనతో పడింది.

తల్లి అనుమానాలిలా వుంటే కూతురి ఆలోచనలు మరో విధంగా వున్నాయి ఈ తరాల అంతరాలు ఆలోచనల పునాదుల్నే మార్చివేయడం అత్యంత సహజం.

ప్రేమించుకోకుండానే పెళ్ళి చేసుకున్న తల్లిదండ్రుల దాంపత్యం మీద సుబ్బలక్ష్మికి అంత సదభిప్రాయం లేదు. అస్తమానం సంపాదన మీద దృష్టి తండ్రికి. రాత్రింబగళ్లూ సంసారం యావ తల్లికి. (వాళ్ళిద్దరి ఆ తాపత్రయమే తనకు ప్రేమ గురించి ఆలోచించడానికి ఇంత తీరిక ఇచ్చిందని ఆ పిల్ల వూహకు కూడా అందని విషయం!) ఒక్క పది నిముషాలు ఇద్దరూ ఏకాంతంగా కూర్చుని ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ, గుసగుసలుగా మాట్లాడుకుంటూ, ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ- అబ్బెబ్బెబ్బె- ఇలాంటి ఆలోచనలే వుండవు. రాత్రెప్పుడో అలసి మంచమెక్కిన తండ్రికి, ఆయన నిద్రపోయేదాకా

పోటీలో మూడవ బహుమతి రూ.1000 పొందిన కథ

కాళ్ళు పట్టూ ఆ తర్వాత క్రింద చాప పరు కుని
నుడుం వాల్చే తల్లి -ప్చ- సుబ్బలక్ష్మి కేః త్రం
నచ్చలేదు. అసలు వెనక తరం వా కు
ప్రేమంటే ఏమీ తెలియదని సుబ్బలక్ష్మి గాధ
విశ్వాసం. అందుకే తన మనసులోని ః ాలు
తల్లి ఏమాత్రం గ్రహించలేకపోతోందని ాడా
ఆమె అభిప్రాయం. (వాస్తవంగా జరిగిన పేమ
కథలన్నీ వెనక తరాలవేనని ఆ పిల్ల కేః త్రం
గుర్తులేదు. గుర్తు చేసుకోవటం ఇష్టం లేదు
కూడా).

అసలు సుబ్బలక్ష్మికి బాపూ బొః లా
సింపుల్‌గా వుండాలని ఇష్టం. అలాంటి మ్మ
యిల్నే అబ్బాయిలు ఇష్టపడ్తారనీ, ప్రేమి ారనీ
తను పుస్తకాల్లో చదివింది, కానీ తల్లి తః నలా
వుండనివ్వదు. నిండుగా వుండే అంచు ాలు
కట్టుకోకపోతే ఆవిడ వూర్కోదు ః ాలు
కారేలా ఆముదం రాసి, నడినెత్తిన నాగర పెట్టి
అక్కడి నుండి సన్నని జడ అల్లి వె మీద
అసలు జడతో కలిపేసి కొరడాలా బి తుగా
జడ అల్లి, జడ కుప్పెలతో జడ పూర్తి చే గాని
ఆవిడకు తోచదు. చెంప పక్కన సలాచీ పెట్టు
కోవాలని తన ఆశ. కేజీ బంతిపూలు ెలి
చిన్న ఆకులతో కలిపి కట్టిన మాల మెః విరి
గేలా పెట్టిందే అక్కణ్ణించి లేవనివ్వదు. తన
రంగులో కలిసిపోయేలా సన్నని గొలుసు ేసు
కోవాలని తన కిష్టం "మీ నాయనమ్మ ాసు
నీవే వేసుకోవాలని ఆవిడ కోరిక" అంటు పెట్ట
ఎర్ర రాళ్ళ పతకం వున్న మోకులాంటి నాసు
తాడు, మరపోతుందేమోనని కంసాలిని ః పించి
మర బదులు రాగి కడ్డీతో బిగించింది తన వలో
వెండి వడ్డాణం, కాళ్ళ కడియాల మీదకి తః దృష్టి
పోనందుకు బ్రతికిపోయాననుకుంటూ వుః ంది.

ఒంటరిగా వుండాలనీ, ఏవో కలలు కః లనీ,
నుల వెచ్చని ప్రేమ అనే చిలుకుల మంటః మీద
తన గుండె చలి కాచుకోవాలనీ తనకు ంది.

"ఒంటరిగా ఏం చేస్తున్నావ్? ఒత్తులు చేద్దాంరా" అని పిలుస్తుంది తల్లి. "అస్తమానం ఆ పనికి మాలిన పుస్తకాలు పట్టుకూర్చోకపోతే రామాయణంలో సుందర కాండ పారాయణం చేయకూడదూ? పోనీ రుక్మిణీ కళ్యాణం చదువుకో. త్వరగా పెళ్ళయినా కుదురుతుంది" అంటుంది. ఇలాంటి వాళ్ళకు ప్రేమ గురించి ఏం తెలుస్తుంది?

సాయంకాలాలు తెల్లనివాయిల్ చీరె కట్టుకుని సింపుల్‌గా తయారై, ఓ నవల పట్టుకుని అలా కాలువ గట్టుకేసి షైరువెళ్తే ఎప్పుడో ఓసారి శలవులో గడపడానికి ఆ వూరు బంధువు లింటికి వచ్చిన ఏ అందమైన అబ్బాయో మొదటి చూపులోనే తనను ప్రేమిస్తే... ఆవేదనగా నిట్టూరుస్తుంది సుబ్బలక్ష్మి.

అంత అదృష్టం కూడానా! కాలువ గట్టు దాకా ఎందుకు? కనీసం వసారాలో తండ్రి కోసం వచ్చి కూర్చునే వాళ్లను చూసే అవకాశం కూడా లేదు తనకి. ఇంటి తనం పేరు చెప్పి మధ్యరంగం గడప కూడా దాటనివ్వరు తల్లిదండ్రులు.

మొత్తం మీద గడప దాటకపోయినా సుబ్బలక్ష్మి ప్రపంచాన్ని ఎంతో విశాలం చేశాయి పుస్తకాలు. ఆమె ప్రపంచమంతా ప్రేమమయం. ఆమె ప్రపంచంలోని గాలి ప్రేమనే వీస్తుంది, చెట్లు ప్రణయ పుష్పాలనే పూస్తాయి. ఆ చెట్లమీది గండు కోయిలలు ప్రేమనే గానం చేస్తాయి నదులు ప్రేమ రసాన్ని ప్రవహిస్తాయి ఆమె మనో ఆకాశంలో ప్రేమ ఇంద్రధనుసు రంగుల్లో అందంగా విరిసింది. సుబ్బలక్ష్మి తన హృదయ మైదానంలో పూలు పరచి, ప్రేమ సింహాసనాన్ని వుంచి, చేతులు చాచి వుంచింది. ఆ చేతుల్లోకి పూలమీద నడిచి ఆమె ప్రేమ సింహాసనాన్ని అధిష్టించే ప్రియుడు మాత్రమే తక్కువ. అతని కోసమే ఆత్రుతగా, ఆసక్తిగా ఎదురుచూస్తోంది సుబ్బులు.



## మొదటిసారి

"నాకింకా పది పైసలు రావాలి"
అడిగాడు పల్లెటూరి ఆసామీ, కండెక్టర్‌ని.
"ఇదే నా బస్సెక్కడం...?" అడిగాడతడ్ని ఎగాదిగా చూస్తూ కండెక్టర్.

—పి. శాంతాదేవి (గుంటూరు)

(పోటీ బస్ కండెక్టరు-వా సి-ఉరు)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

"అమ్మాయిగారు, అమ్మగారు బోయినానికి రమ్మంటుండారు."

ఆ మాటలకు వులికిపడి, తన ప్రపంచంలోంచి వూడిపడింది సుబ్బలక్ష్మి.

మల్లన్న! అందరూ 'మల్లూ' అంటారు.

ఎప్పట్లాగే వాణ్ణి చూస్తే మనసులో కొంచెం అలజడి కలిగింది సుబ్బలక్ష్మికి.

రంగు నలుపైనా అందమైన రూపం! తైలసంస్కారం లేకపోయినా వుంగరాలు తిరిగిన జుట్టు! చిరుగుల చొక్కాయే అయినా వుబికి కనిపిస్తూన్న కండరాలు!

వీడికి సఫారీ డ్రస్ వేసి బ్రిల్‌క్రీం రాసి తల దువ్వితే? బూట్లు తొడిగి వాచీ కడ్తే?

గుండెల్లో పుట్టిన వేడి ఆవిర్లు చెవుల్లోంచి, ముక్కుల్లోంచి బయటికి వచ్చి వుక్కిరిబిక్కిరయింది సుబ్బలక్ష్మి.

"వస్తున్నాను పద"

వాడు వెళ్ళిపోయాడు.

సుబ్బలక్ష్మి ఇటీవలి ఆలోచనల్లో మల్లు ఓ భాగమయ్యాడు- కాదు-కాదు- చాలా భాగమయ్యాడు. క్రింద వేడి మంటలున్నప్పుడు పాలు పాత్ర నిండుగా పొంగి మరి పాత్ర లేకపోతే క్రిందికి నాసరే పొంగుతాయి.

తను ఈ మల్లుగాణ్ణి ఎందుకు ప్రేమించకూడదని సుబ్బలక్ష్మికి ఈ మధ్య చాలాసార్లు అనిపించింది. తనెన్ని కథలు చదవలేదు. అంతస్తుల






**ఫెయిల్**

బస్ పోతోంది.

"ఎవరైనా భక్తి పాటలు పాడే వాళ్ళుంటే పాడండి..." అన్నాడు కండెక్టర్.

"ఎందుకు?" అడిగారు ప్రయాణీకులు.

"బస్సుకి బ్రేకులు ఫెయిలయ్యాయి..." చెప్పాడు కండెక్టర్.

—బి. వేణు (గుత్తి)

(పోటీ (కండక్టరు పాసింజరు)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

తారతమ్యాలు ప్రేమకు అభ్యంతరం కావని; నిజానికా తారతమ్యాలే ప్రేమకు వుదాత్తతను కల్పించేవి. అలాంటి ప్రేమే అమరమయ్యేది. తన గుండెల్లోని ప్రేమ ఒరవడికి మల్లునో, వాళ్ళ తాతనో ఎవరినో ఒకరిని ప్రేమించకపోతే తను తట్టుకోలేదు. ఈ ఒరవడికి తన గుండెలు బ్రద్దలైపోతాయి.

మల్లు అందంగానే వుంటాడు. చదువు లేకపోతేనేం? డబ్బు లేకపోతేనేం? రాజకుమార్తె తోటమాలిని ప్రేమించటంలాంటివి తనెన్ని పుస్తకాలు చదవలేదు? పాతాళభైరవి సినిమా అంతే కదా?

ఈ ఆలోచన లెంతో బావుంటాయి సుబ్బలక్ష్మికి. మల్లు, తను ప్రేమించుకోవటం, ఇంకెవరైనా తనను ప్రేమించే ప్రయత్నం చేస్తే మల్లు హీరోలా వాళ్ళ మక్కె విరగలన్నటం, మల్లు కోసం తను అన్నీ త్యాగం చేయటం-ఇలాంటి టెక్నికలర్ కలలెన్నో కంటూవుంటుంది. కానీ మల్లుకే తన ప్రేమ అర్థంకాదు! అసలు వాడికి 'ప్రేమ' అంటేనే అర్థం తెలియదు. ఓసారడిగింది తను "మల్లూ, నీవెవరినైనా ప్రేమించావా?"

"పేమ గీమ నాకు ఎరికలేదండమ్మాయిగారూ" అన్నాడు ఏమాత్రం స్పందన లేకుండా.

"పోనీ ఎవరైనా అమ్మాయి మీద నీకు ఇష్టముందా?"

"మా అయ్య లగ్గం సేస్తానంటుండాడండీ. ప్పుడుంటది."

ఈ మొద్దు మొహాని కెలా చెప్పాలో బోధపడలేదు.

"అది కాదురా. అసలు ప్రేమంటే ఏమిటో నీకు తెలుసా?"

"కొత్తరకం ఆపకాయాండి"

తల బాదుకో బుద్దేసింది.

"నీవు సినిమా చూడలేదూ?"

"ఓ. మనూల్లో డేరా సీన్మా ఏశారు గాదండీ? అప్పుడు సూశానండమ్మాయిగారూ."

"మరి అందులో హీరో హీరోయిన్లు..."

"ఆల్లెవరండీ!?"

"అదేరా. అమ్మాయి అబ్బాయి తోటల్లో ...డ్తూ..."

"అబ్బె! అయ్యేవీ లేవండీ! నాను సూసింది ...వున్న రామాయనవో ఏదోనండీ" తల గోక్కడు మల్లు.

నిట్టూర్చింది.

చాలాసార్లు శక్తికొలదీ ప్రయత్నించింది తను. మరోసారి "మల్లూ నా మీద నీకెలాంటి అభిప్రాయంరా?"

మల్లు వంగి దండం పెట్టాడు.

"ఒకితండీ."

వాడి గుండు గీసి సున్నం బొట్లు పెట్టాలని ...చింది సుబ్బలక్ష్మికి. ఆగ్రహాన్ని నిగ్రహించు... మరో ప్రశ్న వేసింది "అందరూ ఏదైనా ...రు వెళ్ళిపోయి ఇంట్లో నీవూ, నేనూ తప్ప ...రూ వుండరనుకో. అప్పుడేం చేస్తావ్?"

"ఎవరైనా దొంగనాయాల్లు వొచ్చి మీ ఒంటి... నగలు వొలుసుకుపోకుండా జాగర్తగా కాపుగాస్త" అన్నాడు దండల మీది చొక్కా చేతులు పైకనుకుంటూ.

ఛ, వీడికి బొత్తిగా ప్రేమ గురించి తెలీదు అని విసుక్కుంది సుబ్బలక్ష్మి. అయినా ప్రయత్నిస్తూనే వుంది

పేదవాణ్ణి, నిరక్షరకుక్షిని ప్రేమించడమే గొప్ప త్యాగం! మరీ ప్రేమంటే కూడా తెలీని మూర్ఖుణ్ణి ప్రేమ గురించి వివరించి మరీ ప్రేమింప జేసుకోవలసి వచ్చిన తన దౌర్భాగ్యానికి ఎంతైనా విచారించింది సుబ్బులు. ఐనా తప్పదు. ప్రేమ స్పర్శలేని జీవితం వృధా మరి

ఓసారి పెద్ద ప్రయత్నమే చేసింది సుబ్బలక్ష్మి. ఆ మాట అడగడానికి కాస్త సిగ్గు కలిగినా ఎలాగో అడిగేసింది. "మల్లూ, నన్ను చూస్తే ముద్దు పెట్టుకోవాలనిపించడంలేదూ?"

ముదనష్టపు మల్లుగాడు మరీ అమాయకంగా ముఖం పెట్టి అన్నాడు "మా అయ్య కనిపిచ్చే దంటండీ. కానీ పెద్దింటోరి అమ్మాయిని ముద్దు పెట్టుకుంటే బావోదని వూర్కుండేవోడంట. నాకెట్టా అనిపిచ్చుద్దండీ? తవరూ నాయంతుం దారు"

ఈడ్చి లెంపకాయ కొట్టినట్లు దిమ్మెరపోయింది సుబ్బలక్ష్మి.

ప్చ్.ప్చ్ ఈ స్పందనలేని రాయితో లాభం లేదు అనుకుంది.

"సుబ్బులూ, భోజనానికిరా" తల్లికేక.

ఈ పేరొకటి దర్రిద్రంగా. ఏ 'రమ' అనో, 'హిమ' అనో పెట్టకూడదూ? విసుక్కుంటూ లేచి వెళ్ళి భోజనం చేసివచ్చి మళ్ళీ పుస్తకం పట్టుకుని పడుకుంది సుబ్బలక్ష్మి.

ఆ పుస్తకంలో అంతే. నిరుపేద, నిరక్షరాస్యుడు అయిన యువకుణ్ణి ప్రేమించిన హీరోయిన్, అతనికి చదువు చెప్పి, సంస్కారం నేర్పి తర్వాత పార్కుల్లో డ్యూయెట్లు పాడుకుంను! పట్టుదలంటే అది. ప్రేమంటే అది.




సుబ్బలక్ష్మికి ఎక్కడలేని ఆవేశం వచ్చింది.

"మల్లూ" కేకేసింది.

క్షణంలో వచ్చాడు మల్లు.

"అమ్మేం చేస్తోంది?"

"పొయ్యింటి గదపకాడ తొంగుందండి."

"ఇలా నా దగ్గరగా రా" లేచి కూర్చుంటూ అంది సుబ్బలక్ష్మి. వాడు కొంచెం ముందుకొచ్చి వినయంగా నిలబడ్డాడు.

"అరే, నీవు చదువుకుంటావా?"

"నాకెందుకండీ సదువు!" వాడు సిగ్గుపడుతు

"చదువుకోకపోతే నిన్నెవరూ ప్రేమించరు."

"నాకెందుకండీ పేమ!"

సుబ్బలక్ష్మి ఆశ్చర్యపోయింది.

"ప్రేమ అక్కర్లేదూ!? ప్రేమ!? అసలు ప్రేమంటే ఏమిటో తెలుసా నీకు? ప్రేమించని బ్రతుకు వ్యర్థంరా. ప్రేమింపబడని బ్రతుకు మరీ వ్యర్థం"

"అమ్మాయిగారూ, నానెల్తానండి" బ్రతిమాలుకున్నాడు మల్లు.

కోపం వచ్చింది సుబ్బలక్ష్మికి. కొన్ని విషయాలు చెప్పకుండా గ్రహిస్తేనే అందం. తనకు చెప్పినా గ్రహించడే.

"బుర్ర గోకుడు తప్ప నీకేమీ తెలీదు. అసలు నిన్ను ప్రేమించాలనుకోవడం, ప్రేమించడం నా బుద్ధి తక్కువ. వెధవ, వానిగట్టిగ అరిచింది సుబ్బలు.

"ఎందుకండమ్మాయి గారూ అంతకోపం" భయంగా అమాయకంగా అడిగాడు మల్లు.

"కోపమా, శాపమా!? అసలు నీకు కోపతాపాలకి తేడా తెలిస్తే కదా? గుడ్డివాడికి మణిదీపాన్ని ఇచ్చినట్లు నా విలువ నీకేం తెలుస్తుంది వెళ్ళు నా ముందునుంచి వెళ్ళు. వెళ్ళు" ఆవేశంతో కీచుగా అరుస్తూ గుమ్మంవైపు చూపించింది సుబ్బలక్ష్మి.

అమ్మాయిగారి ధోరణి వాడికి భయం కలిగించింది. ఎర్రబడ్డ ముఖం, చింత నిప్పుల్లాంటి కళ్ళు, అదరుతూన్న పెదాలు, ఎగసిపెడ్తూన్న రొమ్ములు, అనవసరమైన ఆగ్రహం...

"మీకేమైందండమ్మాయిగారూ!" దగ్గరగా రాబోయాడు మల్లు.

అనుకున్నది సాధించలేని నిరాశతో, ఏమీ చేయలేని నిస్సహాయతతో పిచ్చిదయింది సుబ్బలక్ష్మి. పైగా ఏమయిందంటూ చచ్చు ప్రశ్న.

"ఏమయిందా?" అంటూ అందుబాటులోకి వచ్చిన వాడి చొక్కా కాలర్ దగ్గర పట్టుకుని ఒక్క లాగు లాగింది సుబ్బులు. అసలే జీర్ణమైన వాడి చొక్కా ఆ మేరకు పేలికలై కిందికి వేలబడింది.

అంతే.

ఆచ్ఛాదనలేని వాడి గుండెలకేసి వెర్రిదానిలా చూస్తూ వుండిపోయింది సుబ్బలక్ష్మి. ఆశ్చర్యంతో ఆమె కళ్ళు నిలువు గుడ్లుపడ్డాయి. ఊపిరి ఆగినట్లయింది. నోరు తెరుచుకుని కొన్ని క్షణాలు నిశ్చేష్ట అయిపోయింది.

ఆమె ఆశ్చర్యం కంచరాలు పొంగిన వాడి విశాలవక్షస్థలాన్ని చూసికాదు. ఆ వక్షస్థలంమీద ...సరిగ్గా గుండెలమీద వున్న పచ్చబొట్టును చూసి.

పో.శ.మ్మ!

పో.శ.మ్మ!!

పో...శ....మ్మ!!!

కొన్ని క్షణాలు భయంకరమైన నిశ్శబ్దంలో కరిగిపోయాయి. క్రమంగా సుబ్బలక్ష్మిలో చలనం వచ్చింది. ఊపిరి క్రమబద్ధంగా ఆడసాగింది. కనురెప్పలు కొట్టుకోసాయి. అయితే ఆమెలో ఆవేశం ద్విగుణీకృతమయింది. ఊర్పులు మళ్ళీ అధికమయ్యాయి. కళ్ళు ఎర్ర జీరలతో చల్లార్ని నిప్పుల్లా మారాయి. వక్షస్థలం తుఫాను చెలరేగిన సముద్రం మీది నౌకలా వూగిపోసాగింది. పళ్ళు పటపటా కొరుకుతూ ఈడ్చి మల్లు చెంపమీద కొట్టింది. కొడ్తూనే వుంది. కొట్టికొట్టి అలిసిపోయింది. గుర్గ్గా నల్లరాతిలా బండగావున్న వాడి చెంప బుసబుస పొంగింది. అమాయకత్వము, వినయము సమపాళ్ళగా కలిసి తేటగావున్న ఆ కళ్ళలో తడి లీలగా మెరిసింది

"నీకు ప్రేమంటే తెలీదూ? తెలుసు! తెలుసు! తెలీనట్లు ఎంత నాటకం ఆడావ్! నన్ను ఫూల్‌ను చేశావ్! ఎంత అవమానం! చెప్పు. ఎవరిదా పేరు? ఎవత్తది? నీవు ప్రేమించి గుండెలమీద నిలుపుకున్న ఆ అప్సరస ఎవరూ ఎవరా రాక్షసి?" కసిగా, ఉరుము వురిమినట్లుగా అడిగింది సుబ్బలక్ష్మి. మెషిన్ గన్‌లోంచి వచ్చిన ఒక్కొక్క తూటాలా ఆమె గొంతులోంచి దూసుకువచ్చిన ఒక్కొక్క అక్షరమూ మల్లు గుండెల్లోకి చీల్చుకుంటూ వెళ్ళాయి

మల్లు వుద్రేక పడలేదు. ఆవేశపడలేదు. ఆగ్రహపడనూ లేదు. పొంగిన బుగ్గ రాసుకుంటూ అమాయకంగా, నెమ్మదిగా, శాంతంగా అన్నాడు

"అమ్మాయిగారూ, నాను నాటకం ఆడలేదండి. తత్తెపమానంగా ముందుగాల నాకు పేమంటే అరతం ఎరికలేదండి. మీ పొత్తకాల మాటలు ఇని ఇని కొంచెం ఎరికయ్యిందండి. అయితే పొత్తకాలు సదివి పేమ కావాలంటే అది పేమెట్టా అవుద్దండి! బూమిలో ఇత్తులా అది సొంతంగ గుండెల్లో మొలవాల. పేమంటే నాకు తెల్వదన్నారు తమరు. తెలుసమ్మాయిగారూ. దాని పేరు 'పేమ' అని తెలవదంతే. ఇప్పుడదీ తెలుసు. నాకూ పేమించా నమ్మాయిగారూ కానా పేమించానా పేమిత్తున్నాను" గుండెల మీద వేలితో చూపిస్తూ "ఇదిగో ఈమెను. ఈ పోశమ్మను" అన్నాడు.

సుబ్బలక్ష్మి గుండెలు భగ్గుమన్నాయి.

"ఎవత్తా పోశమ్మ? ఎవరిదా పేరు?" చిరుతలా చూసింది.

"పోశమ్మ... సచ్చిపోయిన మా యమ్మ పేరు." ❋

